# దానియేలువలె మనం దేవునితో మాట్లాడాలి

పిల్లలకు బోధించేవారు P6b చదివి అధ్యయనం చేయాలి.

**ప్రార్థన :** "పరలోకపు తండ్రీ, నీ మందను నడిపించడానికి నాకు తగిన జ్ఞానం మరియు విశ్వసనీయత దయచేయి. మాకు కావల్సిన వాటన్నింటి కొరకు నిన్ను వెదికి నీతో మాట్లాడడానికి సహాయంచేయి."

**1. మీ సంఘం విశ్వాసంతో ప్రార్థించేలా వారిని నడిపించడానికి మీ హృదయాన్ని సిద్ధపర్చుకోండి.**

క్రింది వాక్యా భాగాలు చదివి వాటిలో ఒక్కొక్కరు చేసిన ప్రార్థనలోని ప్రత్యేకతను వ్రాయండి.

సొలోమోను - 2 దిన వృత్తాంతములు 6:12-17 వచనాలు
యబ్బేజు - 1 దిన వృత్తాంతములు 4:9,10 వచనాలు
హన్నా - 1 సమూయేలు 1:9-13 వచనాలు
దావీదు - 2 సమూయేలు 7:18-22 వచనాలు
దానియేలు - దానియేలు 9:3-19 వచనాలు
క్రైస్తవులు - అపో.కా. 4:24-30 వచనాలు


దానియేలు

**గమనిక :** మనం నిల్చుండి, కూర్చుండి, మోకాళ్ళుని లేదా పండుకొని ప్రార్థించవచ్చు. గట్టిగాగానీ లేదా నిశ్శబ్దంగాకానీ ప్రార్థించవచ్చు.

మనమేవిధంగా ప్రార్థించాలని దేవుడు కోరుతున్నాడో బైబిల్‌లో **కనుగొనండి :**

- రహస్యంగా : మత్తయి 6:5-8. ఇతరులు చూచేలా మరియు వినేలాకాదుగాని దేవుడు వినేలా ఆయనకు కనబడేలా క్రైస్తవులు ప్రార్థించాలి.
- ఇతరులను క్షమిస్తూ : మత్తయి 6:9-15. క్రైస్తవులెన్నో పొరపాట్లు చేస్తారు, ఎన్నో పాపాలు చేస్తారు కాబట్టి పాపక్షమాపణ కొరకు వారు దేవున్ని ప్రార్థించాలి అయితే మనలను బాధపర్చిన వారిని మనం క్షమించినప్పుడే దేవుడు మనలను క్షమిస్తాడు.
- పశ్చాత్తాపముతో : లూకా 18:10-14. దేవుడు వారి ప్రార్థనలకు జవాబివ్వదగినంత మంచి వాళ్ళెవరూ లేరు. కాబట్టి మనం ప్రార్థించినప్పుడు మన తప్పులు ఒప్పుకోవాలి మన మంచితనం గూర్చి నసగనవసరంలేదు.
- లోబడే భార్యలుగానూ, మృధుస్వభావంగల భర్తలుగాను : 1 పేతురు 3:1-9. మనం మన జీవిత భాగస్వామితోఎలా ప్రవర్తిస్తామో దేవుడు కూడ మనతో అలాగే ప్రవర్తిస్తాడు.
- కృతజ్ఞతా పూర్వకంగా : 1 థెస్స. 5:16-18. దేవుడు ఎప్పుడూ మంచివాడు. యదార్థంగా చేసిన ప్రార్థనలకు ఆయన ఎప్పుడూ మనకు మేలుకలిగే విధంగా జవాబిస్తాడు.

ఇతర మతాల ప్రార్థనకన్నా క్రైస్తవుల ప్రార్థనెంత భిన్నంగా ఉంటుందో బైబిల్‌లో **కనుగొనండి.**



- యేసు నామంలో ప్రార్థిస్తాం : యోహాను 15:16; 16:24.
- పరిశుద్ధాత్మ ద్వారా : యూదా 20 మరియు 21
- దేవున్ని తండ్రీ అని పిలిచి : మత్తయి 6:9

తననుండి విశ్వాసులు ఏమిఅడగాలని దేవుడు కోరుతున్నాడో క్రింది వాక్యభాగాలలో పరిశీలించి వ్రాయండి :

మత్తయి 6:9-13
అపో.కా. 4:27-30

ఎఫెసి. 1:15-20

యాకోబు 1:2-5

యాకోబు 5:13-16

**దానియేలు 6**వ అధ్యాయం చదివి క్రింది విషయాలు వ్రాయండి :

- 6:1-4 రాజైన దర్యావేషు సేవకులు దానియేలును చూసి ఎందుకు అసూయ చెందారు?
- 6:5-9 దానియేలును చంపడానికి వారు పన్నిన కుట్ర ఏమిటి?
- 6:10-11 వారి కుట్రను తెలుసుకొన్న దానియేలు ఏం చేశాడు?
- 6:12-15 దుర్మార్గులైన సేవకులు రాజును ఎలా ఒప్పించారు?
- 6:16-22 దానియేలును కాపాడడానికి దేవుడేం చేశాడు?
- 6:23-34 దుష్టసేవకులను రాజైన దర్యావేషు ఏం చేశాడు?
- 6:25-28 దేవున్ని మహిమపర్చడానికి రాజైన దర్యావేషు ఏం చేశాడు?



దానియేలు సింహాల బోనులో

**2. మీ జతపని వారితో కలిసి రాబోయే వారానికి కార్యక్రమాలను రూపొందించుకోండి.**

మీ సహవాసానికి చెందిన సభ్యులను దర్శించి వారితో కలిసి ప్రార్థన చేయడానికి ఏర్పాట్లు చేసుకోండి.

ఎక్కడైతే క్రైస్తవులు తక్కువగా ఉన్నారో లేదా అసలేలేరో ఆ ప్రదేశాలలో నడుస్తూ వారి కొరకు ప్రార్థించండి. వారి నాశీర్వదించమని దేవున్ని కోరండి. ఏ గృహాలు సువార్త నంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాయో తెలుపమని కోరండి.

నూతన విశ్వాసులను దర్శించి వారు వ్యక్తిగతంగానూ, కుటుంబంగానూ ఎలా ప్రార్థించాలో వారికి నేర్పించండి.

**3. మీ తోటి పనివారితో కలిసి రాబోవు ఆరాధన సమయానికి కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

ప్రస్తుత అవసరాలకు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలు ఎంచుకోండి.

దానియేలు 6వ అధ్యాయం ఆధారంగా దానియేలు కథను నాటికగా ప్రదర్శించండి.

ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను అడగండి.

పిల్లలు తాము తయారు చేసుకొన్న నాటికలు, కవితలు మొదలైనవి ప్రదర్శించాలి.

మత్తయి 6:9-13లో యేసు నేర్పించిన ప్రార్థనను సహవాసం అంతా కంఠత చెప్పాలి.

సెక్షన్ మొదటి భాగంలో వున్నట్లు, బైబిల్‌లోని యిటువంటి మూలభాగము ద్వారా మీ మందకు ప్రార్థించుటను గూర్చి వివరించండి.

కుటుంబముగాను, ఏకాంతముగాను విశ్వాసులు ప్రతిదినము ప్రార్థించునట్లు ప్రోత్సాహపరచండి.

1 థెస్సలొనీక 5:17ను కంఠస్థం చేయాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి దానియేలు 1వ అధ్యాయంలో దానియేలు యొక్క ముగ్గురు మిత్రులు దేవుని ధర్మశాస్త్రం నిషేధించిన దానిని కాక మేలైన ఆహారాన్ని ఎలా ఎంచుకొన్నారో చెప్పండి. ప్రభురాత్రి భోజనంలో మనం ఆహారాలన్నింటిలో అత్యుత్తమమైన ఆహారాన్ని భుజిస్తామని చెప్పండి.

విశ్వాసులందరిని ప్రార్థించమని చెప్పండి జీవాహారమైన యేసును అనుగ్రహించినందుకు పాపమంతటిని పరిహరించగల ఆయన రక్తాన్నిబట్టి మరియు దేవుని నుండి వారు పొందిన ప్రతి మంచి ఈవినిబట్టి దేవునికి కృతజ్ఞతలు తెలుపమని చెప్పండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net